తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శుక్రవారం
17 మే 2024
సంపుటి : 01
సంచిక : 349
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

- పన్ను ఎగవేతలపై కఠిన చర్యలు తీసుకోండి
- మద్యం అమ్మకాలు పెరిగినా ఆదాయం ఎందుకు తగ్గుతోంది?
- స్థిరాస్థి ధరలు పెరిగినా ఆస్థాయిలో రాబడి రావడంలేదెందుకు?
- భూముల మార్కెట్ ధరలు సవరించండి
- వాణిజ్య పన్నుల శాఖలో అవినీతిని అరికట్టండి
- ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తరంగాలు-హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ పెంపుపై అన్ని విభాగాలు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వాణిజ్య పన్నులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గతేడాది వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ఈ సందర్భంగా ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెల లక్ష్యాన్ని నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి -మిగతా 2 లో

## కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై ఇడి అభ్యంతరం

- సుప్రీంలో వాదనలు వినిపించిన ఇడి
- బెయిల్ విషయంలో రాజీ లేదని సుప్రీం స్పష్టీకరణ



**తరంగాలు-న్యూఢిల్లీ**

లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ గెలిస్తే జూన్ 2వ తేదీన తిరిగి తాను జైలుకెళ్లాల్సిన అవసరం ఉండదని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో అన్నారు. అయితే అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగంపై ఇడి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో -మిగతా 2 లో



## ప్రజావ్యతిరేకతను మూటకట్టుకున్న కాంగ్రెస్

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఈటెల

**తరంగాలు-నల్లగొండ,**

అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ అంటూ ఈటల రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఇప్పటికే విశ్వాసం కోల్పోయారని తీవ్రంగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. త్వరలోనే వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ తరపున గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి -మిగతా 2 లో

## నవీన్ నాయకత్వంలో వెనకబడ్డ ఒడిషా

- భువనేశ్వర్‌లో మల్లికార్జున ఖర్గే



**తరంగాలు-భువనేశ్వర్,**

బిజెపి, బిజెడిల వల్ల ఒడిశా అన్ని రంగాల్లోనూ వెనుకబడిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. భువనేశ్వర్‌లో గురువారం ఖర్గే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ' ఒడిశాలో 24 -మిగతా 2 లో


## రుణమాఫీ పథకం విధివిధానాలపై కసరత్తు



- ఖరీఫ్ నుండి అమలు అయ్యే పంటల భీమా
- పథకం అమలుపై రైతులు, రైతు సంఘాలతో చర్చలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**తరంగాలు-హైదరాబాద్,**

రుణమాఫీ పథకం విధివిధానాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించారు. ఖరీఫ్ 2024 నుండి అమలు అయ్యే పంటల భీమా విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. టెండర్లలో పేర్కొనే నిబంధనలు, ముందుకు వచ్చే కంపెనీలకు ఉన్న అర్హతలు.. మున్నగునవన్నీ ఒకటికి రెండు సార్లు పరిశీలించుకొని, రైతులు పంటనష్టపోయిన సందర్భంలో ఈ భీమా పథకం వారిని ఆదుకొనే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. పథక అమలుకు ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను కూడా పరిగణలోనికి తీసుకోవాల్సిందిగా సూచించారు. మరోవైపు.. పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై సరఫరాకు విధివిధానాల రూపకల్పన చేశారు. వెంటనే సరఫరా ప్రారంభించి, సరఫరాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడగలరని టీఎస్ సీడ్స్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మొదటి విడత పంటనష్ట పరిహారం రూ.15 కోట్లు పంపిణీ పూర్తయినందున, రెండోవిడత ఏప్రిల్ మాసములో, మూడోవిడత మే మాసములో జరిగిన పంట నష్ట వివరాల సమర్పణకు ఆదేశాలు ఇచ్చారు. ఇదిలా ఉంటే.. మట్టి -మిగతా 2 లో



## కవిత బెయిల్‌పై విచారణ వాయిదా

- సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ 24న విచారణ

-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ)కు నోటీసులు జారీ చేసింది. కవిత దాఖలు చేసిన పిటిషన్లపై స్పందన కోరింది. లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైల్‌లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ఏప్రిల్ 11న సీబీఐ అధికారులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఆ తరువాత రౌస్ అవెన్యూ కోర్టు (ట్రయల్ కోర్టు)లో ప్రొడ్యూస్ చేయగా కోర్టు మూడు రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. ఈ కేసులోనూ -మిగతా 2 లో

## మోడీ హిందూ, ముస్లిం రాజకీయం




- ఎన్నికల సమావేశాల్లో ఈ రెండు పదాల వాడకమే అధికం
- ప్రధానంగా ఒక వర్గం టార్గెట్‌గా ద్వేషపూరిత ప్రసంగాలు
- తానెప్పుడూ అలా అనలేదంటూ ఇటీవల ఇంటర్వ్యూలో బుకాయింపు

**తరంగాలు-న్యూఢిల్లీ**

తాను హిందూ, ముస్లిం అంటూ అలాంటి పదాలను తన ఎన్నికల ప్రచారాల్లో ఎన్నడూ ఉపయోగించలేదనీ, అలాంటి రాజకీయాలు తాను చేయననీ, ఒకవేళ అలా చేస్తే ప్రజా జీవితంలో కొనసాగే అర్హతను కోల్పోతానని -మిగతా 2 లో

## పివోకెపై పట్టు కోల్పోయేలా చేసారు

- నాటి కాంగ్రెస్ తప్పిదాలపై జైశంకర్ ఘాటు విమర్శలు



**తరంగాలు-న్యూఢిల్లీ** ఒకరు చేసిన పొరబాటు కారణంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై భారత్ తాత్కాలిక నియంత్రణ కోల్పోయిందని విదేశాంగ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. 'విశ్వబంధు భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ హయాంలో జరిగిన తప్పులను ఎత్తిచూపారు. లక్ష్మణ రేఖను దాటి పీవోకేను భారత్ విలీనం చేసుకుంటుందా? అని అడిగిన ప్రశ్నకు.. జై శంకర్ స్పందిస్తూ.. 'లక్ష్మణ రేఖ లాంటివి ఉన్నాయంటే నేను నమ్మను. పీవోకేను భారత్‌లో భాగంగానే భావిస్తున్నా. కొందరి -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ప్రజావ్యతిరేకతను మూటకట్టుకున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

బరిలో ఉన్నారు. ఆయన తరఫున పార్టీకి చెందిన కీలక నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి ఈటల రాజేందర్ హాజరై.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టయ్యిందన్నారు. కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. కాంగ్రెస్ నేతల అవినీతికి, దందాలకు అడ్డులేదని.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతుక లేకుంటే అధికార పక్షానిదే ఏకపక్షం అవుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# నవీన్ నాయకత్వంలో వెనకబడ్డ ఒడిషా

(మొదటి తరువాయి)

ఏళ్లుగా నవీన్ పట్నాయక్ సిఎంగా ఉన్నారు. ఆయన హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. వెనుకబాటుతనానికి బిజెపి, బిజెడిలు బాధ్యత వహించాలి. ఈ రెండు పార్టీల బహిరంగ పోరు రాష్ట్రానికి నష్టం కలిగిస్తోంది. ఇక్కడి పరిస్థితులను చక్కదిద్దాలంటే.. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ప్రభుత్వాలను మార్చాలి' అని ఆయన పిలుపునిచ్చారు. ఇక సందర్భంగా ఒడిశా తమకెంతో కీలకమైన రాష్ట్రమని ఖర్గే అన్నారు. ఈ రాష్ట్రం నుంచే తమ పార్టీకి ఎంతోమంది నేతలు వచ్చారని, స్వతంత్ర పోరాటంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పట్నాయక్ నుంచి మద్దతు లభించిందని ఆయన గుర్తు చేసుకున్నారు.

# కవిత బెయిల్‌పై విచారణ వాయిదా

(మొదటి తరువాయి)

కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కాగా, ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత ట్రయల్ కోర్టును ఆశ్రయించగా, స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా ఆమె బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు. దీన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసిన తరువాత జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనను ఇదే కేసులో విచారించేందుకు సీబీఐకి అనుమతినిస్తూ ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని రిట్ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్లను గురువారం జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ఏకసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కవిత తరపు సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపిస్తూ.. కవిత అరెస్ట్, రిమాండ్ అక్రమమని కోర్టు దష్టికి తీసుకెళ్లారు. మధ్యలో జస్టిస్ స్వర్ణకాంత శర్మ జోక్యం చేసుకొని మీరు ప్రతివాది (సీబీఐ)కి నోటీసులు ఇవ్వాలని కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఇందుకు విక్రమ్ చౌదరి అవునని బదులిచ్చారు. కవిత పిటిషన్లపై తమ స్పందన తెలపాలని సీబీఐకి నోటీసులు జారీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. అయితే ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్ ఈ నెల 24న ఇదే ధర్మాసనం ముందుకు రానుందని, ఆ రోజు ఆ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని కోరారు. ఇందుకు నిరాకరించిన ధర్మాసనం సీబీఐ, ఈడీ రెండు కేసుల్లో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను 24నే కలిపి విచారిస్తామని స్పష్టం చేసింది.

# పివోకెపై పట్టు కోల్పోయేలా చేసారు

(మొదటి తరువాయి)

బలహీనత వల్ల అది చేజారింది. పీవోకేపై పట్టు కోల్పోయేందుకు వారి పొరబాటే కారణం అని పరోక్షంగా నెహ్రూను ఉద్దేశించి ఆరోపణలు చేశారు. విశ్వవేదికపై మన స్థానాన్ని బలంగా ఉంచుకోవాలని భావిస్తున్నానని.. స్వీయ విశ్వాసాన్ని ఎన్నడూ వీడకూడదని అన్నారు. పదేళ్లక్రితం ఎవరూ ఇలా మాట్లాడి ఉండకపోవచ్చంటూ కాంగ్రెస్‌పై విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. భారత్ విషయంలో చైనా చేపట్టిన చర్యలను ఆ దేశంలో రాయబారిగా ఉన్నప్పుడు గమనించా. ఆ దేశం తీరు మనందరికీ బాగా తెలుసు. అది పాకిస్థాన్‌తో (సీపెక్‌ను ఉద్దేశిస్తూ) కలిసి పని చేస్తోంది. తమది కాని భూభాగాలను ఆక్రమించుకోలేరని ఆ రెండు దేశాలకు చాలాసార్లు స్పష్టంచేశాం. వాటిపై భారత్‌దే హక్కు' అని అన్నారు. పీవోకే విలీనంపై చైనా ప్రతిస్పందనపై అడిగిన ప్రశ్నకు జై శంకర్ ఈవిధంగా స్పందించారు.

# రుణమాఫీ పథకం విధివిధానాలపై కసరత్తు

(మొదటి తరువాయి)

నమూనా పరీక్షా కేంద్రాల సామర్థ్యం అనుసరించి, వెంటనే రైతుల విజ్ఞప్తి మేరకు అవసరమున్న రైతుల పొలాల మట్టి నమూనాలు సేకరించి ఫలితాలు వచ్చే నెలాఖరులోగా అందచేసేటందుకు ప్రణాళిక చేసుకోవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వరి కొయ్యలు కాల్చకుండా యుద్ధప్రాతిపదికన రైతులకు అవగాహన కల్పించడం, అప్పటికీ వినకపోతే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, వరికొయ్యలు తగలపెడితే జరిమానాలు విధించాల్సిందిగా మంత్రి ఆదేశాలు ఇచ్చారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు కొనుగోళ్ళను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేసేవిధంగా ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కేటాయించిన భూములలో ఆధునిక సాంకేతికతతో పండ్లతోటల పెంపు మరియు నిర్వహణ బాధ్యతలు తీసుకొనే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఆయిల్ ఫాం కంపెనీల పనితీరు ఆధారంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు.. మల్బరీ సాగుకు అనుకూల ప్రాంతాలను ఎంపిక చేసి పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలలో మ్యాచింగ్ గ్రాంటు బకాయి నిధుల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల సహకార సంఘాలలో సభ్యుల గుర్తింపు మరియు పదవీకాలం ముగిసిన సంఘాల ఎన్నికల నిర్వహణకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

(మొదటి తరువాయి)

చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదాయం పెంచేందుకు క్షేత్ర స్థాయిలో నిత్యం తనిఖీలు, ఆడిటింగ్ చేయాలని పేర్కొన్నారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా వ్యవహరించాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. గతేడాది ఎన్నికల సీజన్లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి గల కారణాలపై సీఎం ఆరా తీశారు. మద్యం, ఇసుక, అక్రమ రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.



హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భూములు, స్థిరాస్తుల ధరలు భారీగా పెరిగినా, అదే స్థాయిలో రెవెన్యూ ఆదాయం ఎందుకు పెరగడంలేదని ఈ సందర్భంగా సీఎం అధికారులను ప్రశించారు. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచిందనీ, ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉన్న నేపథ్యంలో తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారించి నిబంధనల ప్రకారం పెంచాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న స్టాంప్ డ్యూటీ కూడా అధ్యయనం చేయాలని సీఎం పేర్కొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరతను అధిగమించడంతో పాటు సొంత భవనాలు లేని వాటికి మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని ఆదేశించారు. అధికారులు కలిసి కట్టుగా సర్కార్ ఆదాయాన్ని పెంచేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై ఇడి అభ్యంతరం

(మొదటి తరువాయి)

ఇడి పిటిషన్ దాఖలు చేసింది. ఇడి తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలపై 'అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం.. దీనిపై మేం ఏమీ చెప్పలేం' అని సుప్రీం ధర్మాసనం తెలిపింది. కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేసి, ఆయన్ని జైలు పంపాలన్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. కాగా, కేజ్రీవాల్ ఎప్పుడు కోర్టులో లొంగిపోవాలో తమ ఆదేశాల్లో స్పష్టంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు ఆదేశమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. చట్టపాలన ఆధారంగానే ఉంటుందని, తాము ఎవరికీ మినహాయింపు ఇవ్వలేదని.. అదంతా కేజ్రీవాల్ ఊహేనని.. ఇందులో మాట్లాడడానికి ఏమీ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంపై హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను అభిషేక్ మను సింఘ్వీ ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మే 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. ఢిల్లీ సీఎంను అరెస్టు చేయడం సబబు కాదన్నారు. అతని రిమాండ్ కూడా సరైనది కాదని పేర్కొన్నారు. అయితే కేజ్రీవాల్ అరెస్ట్‌లో ఎలాంటి పక్రియ ఉల్లంఘన జరగలేదని ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు సొలిసిటర్ జనరల్‌ను కోరుతూ పిటిషన్ విచారణకు యోగ్యమైనదా లేదా అనే అంశంపై చర్చించాలని కోరింది. ఈ కేసులో సెక్షన్ 19ని ఉల్లంఘిస్తే కోర్టు జోక్యం చేసుకోవచ్చని కోర్టు పేర్కొంది. ఈ విషయమై గతంలో ఆయన పిటిషన్ దాఖలు చేసినా అప్పట్లో వినలేదు. ఎన్నికల సమావేశాల్లో కేజ్రీవాల్ ప్రకటనను ఈడీ వ్యతిరేకించింది. విచారణ సందర్భంగా కోర్టు ముందు కేజ్రీవాల్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ.. ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటు వేస్తే జూన్ 2న జైలుకు వెళ్లనని కేజ్రీవాల్ తన సమావేశాల్లో చెబుతున్నారని ఈడీ పేర్కొంది. దీనిపై జస్టిస్ ఖన్నా మాట్లాడుతూ.. మా ఉత్తర్వు స్పష్టంగా ఉందన్నారు. 'కేజ్రీవాల్‌కు ఎప్పటి వరకు ఉపశమనం లభిస్తుందో మేము మధ్యంతర బెయిల్ గడువును నిర్ణయించాము. మా ఆర్డర్ స్పష్టంగా ఉంది. ఎవరు ఏం మాట్లాడుతున్నారో అనే అంశంపై ఎలాంటి ఆందోళన లేదు. చట్టపరమైన సమస్యలపై మాత్రమే చర్చను ఉంచితే మంచిది.' అని స్పష్టం చేశారు. సాక్ష్యాలను అంచనా వేయడానికి అతను న్యాయపరమైన అధికారాలను ఉపయోగించకూడదు.

# మోడీ హిందూ, ముస్లిం రాజకీయం

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ ఇటీవల ఒక జాతీయ వార్త ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన ప్రసంగాల్లో 'మతం' ఉండదని చెప్పారు. అయితే, ప్రధాని చెప్పిన మాటలు ఆయన చేతలకు విరుద్ధంగా ఉన్నాయి. హిందూ, ముస్లిం పదాలను ఆయన తన గత ప్రసంగాల్లో అనేకసార్లు వాడినట్టు స్పష్టమవుతున్నది. ఇక యథా రాజా.. తథా ప్రజా అన్న విధంగా.. బీజేపీ సోషల్ మీడియా ఖాతాలు సైతం హిందూ, ముస్లిం పదాలను ఎన్నికల కోసం అనేకసార్లు వాడాయి.

ఎక్కువ మంది పిల్లలు కనేవారు, చొరబాటుదారులు అంటూ మోడీ గతంలో చేసిన వ్యాఖ్యలపై దేశంతో పాటు అంతర్జాతీయంగానూ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇది ఈ ఎన్నికల్లో పార్టీపై మరింత తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో మోడీ తన వ్యాఖ్యలపై దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా యూపీలో పర్యటించిన మోడీ ఒక జాతీయ వార్త ఛానెల్‌తో మాట్లాడి.. తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. " నేను ఆశ్చర్యపోయాను. ఇది ఎవరు చెప్పారు? ఎక్కువ మంది పిల్లలున్న ప్రజల గురించి మాట్లాడితే ముస్లింలకు ముడిపెడుతున్నారు. ముస్లింలకు ఎందుకు ఇలా అన్యాయం చేస్తున్నారు? వారు తమ పిల్లలకు చదువు చెప్పించలేకపోతున్నారు. మతంతో సంబంధం లేకుండా.. ఎక్కడైతే పేదరికం ఉంటుందో అక్కడ ఎక్కువ మంది పిల్లలుంటారు. నేను హిందువని కానీ, ముస్లిం అని కాని ప్రస్తావించలేదు. మీరు చూసుకోగలిగినంత మంది పిల్లలను మాత్రమే కలిగి ఉండాలని నేను చెప్పాను" అని మోడీ తన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే, ఆయన గత



ప్రసంగాలను చూస్తే మాత్రం హిందూ, ముస్లిం పదాలను పలు సార్లు లేవనెత్తినట్టు స్పష్టమవుతున్నది.

**పశ్చిమబెంగాల్‌లో 'హిందువులు' అంటూ..**

పశ్చిమ బెంగాల్‌లో ఈనెల 12న హౌరాలో నిర్వహించిన ఎన్నికల మోడీ పాల్గొని ప్రసంగించారు. టీఎంసీ ఎమ్మెల్యే హిందువులను బహిరంగంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. హిందువులను భగీరథి నదిలో కలిపేస్తామని టీఎంసీ నాయకులు అంటున్నారనీ, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మోడీ అన్నారు. అదేరోజు, రాష్ట్రంలోని బార్రక్‌పోర్ సమావేశంలో పాల్గొన్న మోడీ తన ఎన్నికల ప్రసంగాన్ని వినిపించారు. రాష్ట్రంలో హిందువులను రెండో తరగతి పౌరులుగా చేశారని ఆరోపించారు. బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లను ప్రతిపక్షం ముస్లింలకు ఇవ్వాలనుకుంటున్నదని కూడా మోడీ అన్నారు.

**మహారాష్ట్ర ఎన్నికల ర్యాలీలో..**

ఈనెల 10న మహారాష్ట్రలోని నందుర్బర్‌లో మోడీ పర్యటించారు. "కర్నాటకలోని ముస్లింలను రాత్రికి రాత్రే ఓబీసీలను చేసి ఉత్తర్వులిచ్చారు. ఓబీసీలు పొందే రిజర్వేషన్‌ను రాత్రికి రాత్రే ఓబీసీలుగా మారినవారు లూటీ చేశారు" అని ప్రధాని అన్నారు. ఇక ఇవిగాక ప్రధాని మోడీ అ డ ం గ ం జా డ ల్లో నే నడుస్తున్నాయి బీజేపీ సోషల్ మీడియా టీమ్‌లు. 'బీజేపీ4ఇండియా' ఖాతాతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, యూపీ రాష్ట్రాలకు చెందిన బీజేపీ సామాజిక మాధ్యమ ఖాతాలు మతం ఆధారంగా అనేక వివాదాస్పద పోస్టులను చేశాయి. ఇలాంటి ఖాతాల నుంచి వచ్చిన అనేక పోస్టులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి కూడా.

**బీహార్‌లో 'ముస్లింలకు రిజర్వేషన్లు' అంటూ..**

ఈనెల 13న బీహార్‌లోని హాజీపూర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ.. ఆర్జేడీ-కాంగ్రెస్‌లపై విమర్శలు ఎక్కుపెట్టారు. దళితులు, బీసీలు, ఆదివాసీల రిజర్వేషన్‌ను ముస్లింలకు ఇవ్వాలని అనుకుంటున్నారని ఆర్జేడీ అధినేతపై మోడీ ఆరోపణలు చేశారు. అలాగే, అదేరోజు బీహార్‌లోని సరన్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలోనూ ప్రధాని ఇవే వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగంలో 'ఇండియా' కూటమిపై ఆరోపణలు చేసిన మోడీ.. బీసీల నుంచి రిజర్వేషన్లను లాక్కొని ముస్లింలకు ఇస్తున్నదని అన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తరంగాలు /మహబూబాబాద్,

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో , ఎం.డేవిడ్ తో కలిసి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసి తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు మద్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు జరుగుతాయని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేసి 144 సెక్షన్ విధించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం



లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు 4679 మంది విద్యార్థులకు గాను 16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు, విధులు నిర్వహించే సిబ్బంది ఎవరికీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ లను, ఎలాక్ట్రానిక్ వస్తువులు తేవడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బస్సులు సమయ పాలన పాటించాలని ,పోస్టల్ అధికారులు వారికి నిర్దేశించి నియమనిబంధనలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ రామారావు, ఆర్టీసి డి.ఎం. శివప్రసాద్,డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ అంబరీష్, పంచాయతీ, మునిసిపల్ శాఖ, పోస్టల్ శాఖ,విద్యుత్,పోలీసు శాఖ అధికారులు, కలెక్టరేట్ పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమానికి బ్రేక్

-ఎన్నికల ఫలితాల కారణంగా రద్దు
-యధావిధిగా గ్రామాల్లో రక్తదాన శిబిరాలు
-జెండా విష్కరణలు చేపట్టాలి: బాబు

తరంగాలు-అమరావతి,



ప్రతీ ఏటా పండుగలా జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమానికి ఈసారి కాస్త బ్రేక్ పడింది. అందుకు ఎన్నికల పలితాలే కారణం. ఈనెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు జరగాల్సి ఉంది. అయితే జూన్ 4న ఎన్నికల ఫలితాలు, అందుకు ఏర్పాట్లు, అనంతరం ప్రభుత్వం ఏర్పాటు హడావుడి ఉండటంతో వాయిదా వేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ విషయాన్ని టెలికాన్ఫరెన్స్‌లో అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అయితే మహానాడు మాదిరిగా అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్‌కు నివాళి, పార్టీ జెండాలు ఎగురవేయడం, రక్తదాన శిబిరాలు యధావిధిగా ఉంటాయని అధినేత చెప్పారు. తిరిగి ఎప్పుడు మహానాడు నిర్వహిచాలి?.. తేదీలపై మరోసారి ప్రకటన చేద్దామని టీడీపీ చీఫ్ పేర్కొన్నారు. తాడిపత్రిలో టీడీపీ సానుభూతిపరులపై డీఎస్పీ చైతన్య చేసిన దాడిపై చంద్రబాబు సీరియస్ అయ్యారు. అతను రాజంపేట నుంచి తాడిపత్రి ఎలా వచ్చారని బాబు ప్రశ్నించారు.. డీఎస్పీ ఆగడాలు, దౌర్జన్యకాండపై ఎన్నికల కమిషన్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే చీఫ్ సెక్రటరీ వ్యవహార శైలిపై చంద్రబాబు, పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ రెండు రోజులు ముందు డీబీటీకి నిధుల విడుదలపై హడావుడి చేయడం ఏంటని చంద్రబాబు ప్రశ్నించారు. వృద్ధుల పెన్షన్లు విషయంలో సీఎస్ వ్యవహారశైలిని కూడా టీడీపీ నేతలు ప్రస్తావించారు.

## బాధితుడిని పరామర్శించిన అరూరి



తరంగాలు ప్రతినిధి/వరంగల్

గ్రేటర్ వరంగల్ 3 వ డివిజన్ ఆరెపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ దీక్ష స్వామి బుద్దె చంద్రశేఖర్ ఆత్మహత్య యత్నం చేస్కొని ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందిచాలని హాస్పిటల్ వైద్యులకు బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గ్రామంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు బుద్దే పెద్దన్న తో పాటు కొంతమంది కలిసి హనుమాన్ మాల మీద వున్న చంద్రశేఖర్ ని నోటికి వచ్చినట్టు దుర్భాషాలడుతూ తిట్టగా మనస్తాపంతో ఆత్మహత్య యత్నం చేసుకుండగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేయడం జరిగిందని,పోలీసు శాఖ వారు దీనిపై వెంటనే విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బాధితుడికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు.వీరి వెంట బీజేపీ నాయకులు బుద్దె శ్రీనివాస్,దినేష్,రాజేష్, సాంబయ్య,రవీందర్ రావు,జితేందర్,సతీష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి..

– డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...



తరంగాలు ప్రతినిధి/హనుమకొండ

కాకతీయ యూనివర్సిటీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గ్రాడ్యుయేట్లను, ప్రొఫెసర్స్ ని, యూనియన్ నాయకులను అందరినీ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుకకు అందరూ సపోర్ట్ చేసి భారీ మెజారిటీతో ఈ ఉప ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ కోరారు . కాకతీయ యూనివర్సిటీకి చాలా గొప్ప పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి కాబట్టి కాకతీయ యూనివర్సిటీలో చదువుతున్న, చదువు అయిపోయిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మీ అమూల్యమైన ఓటును ప్రశ్నించే గొంతుకైన తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కౌన్సిల్ కి పంపించి గ్రాడ్యుయేట్స్ బాధలే కాకుండా ప్రతి ఒక్క సమస్య పైన తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజా సమస్యలను తీర్చే నాయకుడు అవుతాడని తప్పకుండా ఏ ఒక్క ఓటు మిస్ కాకుండా ప్రతి ఒక్క ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ,పిహెచ్డి విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

-వాతావరణ పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని ధాన్యం భద్రపరిచే దిశగా చర్యలు తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తరంగాలు /మహబూబాబాద్,

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టొప్పో ,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్లో జిల్లాలో మొత్తం కొనుగోలు కేంద్రాలు 192 ఉండగా అందులో ధాన్యం సేకరణ 102 కొనుగోలుకేంద్రంల ద్వారా 4909 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 24,658 మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగిందని,దాని విలువ 54.27 కోట్లు ఉంటుందని అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లర్లకు రవాణా చేసేలా చర్యలు



తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లను ఉపయోగించాలని అన్నారు. ధాన్యం సేకరణకు తగినన్ని లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఖరీఫ్ 2023-24 సంబంధించిన ధాన్యం మిల్లుల ద్వారా మరాడించి బియ్యం త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, తొర్రూర్ ఆర్డిఓ నరసింహారావు, డిఎం సివిల్స్ కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు డి ఎస్ ఓ రాజేందర్, డీఈఓ అభిమానులు మెక్మా విజయ ఐకెపి నళిని లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జూన్ 5 కల్లా పూర్తి చేయాలి



-జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య..
-గీసుకొండ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ ....

వరంగల్ జిల్లా బ్యూరోతరంగాలు

జిల్లాలోని అన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలలో అభివృద్ధి పనులు జూన్ 5 కల్లా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు.గురువారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని పలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గీసుగొండ మండలంలోని జాన్ పాక ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాల, గుంటూరు పల్లి లోని ఎంపీపీఎస్ కొమ్మాల అంగడి పాఠశాల, ఎంపీపీఎస్ బి ఎస్ పల్లి పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గుర్తించబడిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం,విద్యుత్, సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.అనంతరం కొనాయిమాకుల, గీసుగొండ మండల కేంద్రంలో మండల సమాఖ్య లచే నిర్వహించబడుతున్న ఏకరూప దుస్తుల తయారీను పరిశీలించి వచ్చే జూన్ 10లోగా విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల కుట్టడం పూర్తి కావాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి వాసంతి, డిఆర్డిఏ ఏపీఎం రేణుకా దేవి, డిపిఎం భవాని, తహసిల్దార్ రియాజ్, మండల స్పెషల్ అధికారి తదితరులు ఉన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# స్ట్రాంగ్ రూములను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**-ఏ ఆర్ ఓ లు ప్రతిరోజు స్ట్రాంగ్ రూములను పరిశీలించాల్సిందిగా ఆదేశాలు జారీ...**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములను గురువారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలలో వినియోగించి భద్రపరిచిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి, స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్బుక్, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఉన్న సీసీ కెమెరాల పర్యవేక్షణకు సంబంధించిన వాచ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏనుమాముల మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూంలకు ప్రక్కన ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఆయా స్ట్రాంగ్ రూముల సీసీటీవీ కవరేజ్ ఎల్ యి డి స్క్రీన్ లపై ప్రదర్శిస్తున్నామని అన్నారు. పారదర్శకంగా, అత్యంత కట్టుదిట్టమైన భద్రతతో జూన్ 4వ తేదీ వరకు ఓట్ల లెక్కింపు జరిగే వరకు దృశ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రతిరోజు సహాయ రిటర్నింగ్ అధికారులు స్ట్రాంగ్ రూములను సందర్శించి భద్రత తదితర అంశాలను పరిశీలించి నివేదించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్ 24 గంటలు సాయుధ బలగాల రక్షణలో ఉంటుందని సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం కంట్రోల్ రూమ్ లో పర్యవేక్షించబడుతుందని అన్నారు. స్ట్రాంగ్ రూములకు సీసీటీవీ కవరేజ్ తో సహా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించడానికి గెజిటెడ్ స్థాయి అధికారులతో పాటు పోలీస్ అధికారులు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీలో ఉంటారన్నారు. ప్రతి స్ట్రాంగ్ రూం కు ఒక గార్డ్ ఉంటారని, వారిచే లాగ్ బుక్ నిర్వహించబడుతున్నదని, స్ట్రాంగ్ రూం ఆవరణ లో ఎవరికి అనుమతి ఉండదని, అభ్యర్థులు వారి తరపున వచ్చే ఏజెంట్ లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి అక్కడ వరంగల్ పార్లమెంట్ కు చెందిన 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూం ల సి సి పుటేజీ లను పెద్ద తెరలు (స్క్రీన్ లు)ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరుగుతున్నదని తెలిపారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గం.లు అట్టి పుటేజీ లను చూడవచ్చునని (పరిశీలించవచ్చునని), పోలీసుల సమక్షం లో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారికి పోలీస్ ఎస్కార్ట్ తో పరిశీలించవచ్చని, ఇట్టి విషయం లో ఎలాంటి సందేహాలు అవసరం లేదని ఈ సందర్భం గా రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తఃసిల్దార్లు రంజిత్, పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను, పని ప్రదేశం నందు మౌళిక వసతులను పరిశీలించిన





**తరంగాలు /మహబూబాబాద్,**

గురువారం మహబూబాబాద్ మండలం లోని గడ్డి గూడెం తండ, మరిపెడ మండలం బాల్య తండ గ్రామపంచాయతీ ల యందు EGS పని ప్రదేశాలను సందర్శించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం IDOC కార్యాలయం నందు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మెంబర్ సెక్రటరీ మాట్లాడుతూ " EGS పని ప్రదేశం నందు గ్రామ పంచాయతీ ద్వారా మౌళిక సౌకర్యాలు (నీడ, నీరు, ప్రథమ చికిత్స పెట్టె) కల్పించాలని, అదేవిధముగా ప్రతి కూలీకి రోజుకు 300 రూపాయలు కూలీ పడే విధముగా పని చేయించాలని ఆదేశించారు". అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ,"ప్రతి ఎంపిడిఓ గ్రామ స్థాయిలో మేనేజర్స్ parametre లపై ప్రణాళికలు సిద్ధం చేసుకొని కూలీలకు గరిష్ఠ వేతనం పడేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగింది". జడ్.పి. సి.ఇ.ఓ మాట్లాడుతూ,' EGS పని ప్రదేశం నందు పని కొలతలను ముందస్తుగా మార్కింగ్ చేసి, పని చేయించాలని తెలపడం జరిగింది". DPO హరి ప్రసాద్ మాట్లాడుతూ,' EGS నందు నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో ఉపయోగములోకి తీసుకురావాలని తెలపడం జరిగింది." ఈ కార్యక్రమంలో అడ్డల్ డి ఆర్ డి ఓశాంతకుమారి, అంబుడ్స్ పర్సన్ ఆదెం,అబేద్ ఖాన్, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, ఏపిఓ లు, ఈసీ లు, సాంకేతిక సహాయకులు, డి ఆర్ డి ఎ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంసీపీఐ(యు) రాష్ట్ర తరగతులను విజయవంతం చేయాలి

**-జిల్లా సహాయ కార్యదర్శిగా పోతుగంటి కాశి ఏకగ్రీవంగా ఎంపిక**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**


నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని యాద్గార్ పిల్లి గ్రామం గురువారం నాడు ఎంసిపిఐ(యు)జిల్లా ఇంచార్జ్ వరికుప్పల వెంకన్న ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఎంసిపిఐయు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జి వరికుప్పల వెంకన్న హాజరై మాట్లాడుతూ జిల్లాలో మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థి వస్కుల మట్టన్న కోసం అహర్నిశలు కృషి




చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ నిర్మాణం భవిష్యత్తు కార్యాచరణ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరుతూ ఈ నెల 24,25 తేదీలలో ఎంసిపిఐ యు తెలంగాణ రాష్ట్ర క్లాసులను యాద్గార్ పల్లిలోని నిర్వహిస్తున్నామని ఈ క్లాసులు విజయవంతం చేయుటకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శిగా పోతుగంటి కాశి ఈరోజు నుండి పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల బాధ్యతలు పార్టీ భవిష్యత్తు కోసం జిల్లా కార్యదర్శి సైదక్కకు పోతుగంటి కాశి జిల్లా సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాలని వెంకన్న ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టన్న సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్.కె నజీర్ నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ చంద్రకళ కిరణ్ భరత్ పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి

**వరంగల్-కుత్బుల్లాపూర్**



నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎలక్షన్ల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి గెలుపు గురుంచి నల్గొండ బీజేపీ పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిది గా పాల్గొన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ తో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి రావుల శేషగిరి జిహెచ్ఎంసి కార్పొరేటర్ మరియు పార్టీ శ్రేణులు.

# కోరం.పుల్లయ్య గారికి నివాళులర్పించిన

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో పార్లమెంట్ ఎన్నికల కమిటీ కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**



**తరంగాలు /మహబూబాబాద్**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి తండ్రి కోరం పుల్లయ్య గారి దశదిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , మహబుబబాద్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ , పార్లమెంట్ ఎన్నికల కమిటీ కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు పాల్గొని వారి చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల ప్రసాద్ గారు,మహాబూబబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి ,జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ గారు వివిధ హెూదాల్లో ఉన్న జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి...

**-బతుకుదెరువు కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన వైనం..**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

బతుకుదెరువు కోసం వచ్చి రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన హన్మకొండ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, హుజూరాబాద్ మండలం సిరసపెల్లి గ్రామానికి చెందిన వినయ్ కుమార్ (30)ఏడాదిన్నర కాలంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో నివాసముంటున్నాడు. ఐటీసీ ఏజెన్సీ ద్వారా నిత్యావసర సరుకులు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం బైక్ పై వరంగల్ కు వెళ్తుండగా కక్కిరాలపెల్లి క్రాస్ రోడ్ లక్ష్మీపురం వద్ద లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో అతనికి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి తమ్ముడు, చెల్లె ఉన్నారు.మృతిడి తండ్రి ఫిర్యాదు మేరకు ఐనవోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక 160 ట్రిప్పుల ఇసుక సీజ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ తక్కెళ్లపహాడు గ్రామ శివారులో అక్రమంగా నిల్వవుంచిన సుమారు 8 నుండి 10 దంపుల గల ఇసుక 160 ట్రిప్పులును సీజ్ చేయడం జరిగింది.ఇందులో తహసీల్దార్, మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ ,మరియు మండల గిర్దావర్, పాల్గొనడం జరిగింది.

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

## ప్రశ్నించే గొంతుక, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి.

**-కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ విజ్ఞప్తి.**



తరంగాలు //తిరుమలాయపాలెం//

ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ, వరంగల్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు.

## రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని ధర్నా

**-రూ.500 బోనస్ చెల్లించాలి**



వరంగల్-వనపర్తి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మరో గ్యారంటీ ధాన్యం కొనుగోలుపై బోనస్ మాట మార్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తా నందు రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలు ఒక్కొకటిగా బయట పడుతున్నాయి. ఇప్పటికే రైతులకు రుణ మాఫీ, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు ఇవ్వకుండా రైతులను హరిగొస పెడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు ఎన్నికలకు ముందు దాన్యంపై క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని మెలిక పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిగింజ మద్దతు ధరతో కొంటామని వరికి రూ.500 బోనస్,మొక్క జొన్నలకు రూ.330,చెరుకుకు రూ.850,పప్పు దాన్యాలపై రూ. 300నుండి రూ. 500 వరకు,పసుపు, మిర్చి కి రూ. 800 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో పరిస్థితులపై అధ్యయనం చేయాలి అని కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనడం రైతులను నట్టేట ముంచడమే అని అన్నారు. ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయకపోగా రైతులపై కక్ష్య కట్టి వేదించడాన్ని బిఆర్ఎస్ ఖండిస్తుందని అన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రత్తిగింజ మద్దతు ధరతో కొని క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతుల మద్దతుతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్,మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సేనాపతి కౌన్సిలర్స్ బండారు కృష్ణ,నాగన్న యాదవ్,కంచె రవి,నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్ రహీమ్, డ్యానియల్, సూర్యవంశం గిరి,సయ్యద్.జమీల్, వడ్డేమాన్ రవి,నాగరాజు,శ్రావణ్ కుమార్,యుగంధర్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్,గొర్ల బాలయ్య, శ్రీను,చిట్యాల రాము,చందాపుర్ శ్యామ్, మంద రాము,రామస్వామి,తోట శ్రీను,అరీఫ్, ఇంతీయాజ్,అంజి నాయుడు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్య





**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి**

తరంగాలు /మహబూబాబాద్,

నేడు జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవం ను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎందుకంటే, ఇది మానవ ప్రేరేపిత వ్యాధి. దోమల వృద్ధికి అనుకూల మైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తు న్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం గడిచిన రెండు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా 52 లక్షల డెంగీ కేసులు నమోదయ్యాయని. ఏటా నలభై వేల మందిదాకా దీని మూలంగా మృత్యువాత పడుతున్నారని, ఆగ్నేయాసియా దేశాల్లో డెంగీ విజృంభణ తీవ్రంగా ఉందని, భారత్ లో దోమలు, ఇతర కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కేంద్రం లెక్కల ప్రకారం, గత ఆరు సంవత్సరాల్లో పదకొండు వందల మంది డెంగీ బారిన పడి ప్రాణాలు కోల్పోయారని, ఎనిమిది లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయని ఇందులో ఎనిమిది శాతం కేసులు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నాయని పేరుకొన్నారు. డెంగీ నివారణ, నియంత్రణలో ప్రజలకు భాగ స్వామ్యం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడేళ్ల క్రితం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని, ఈ క్రమంలో నే ఏటా మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని ఈ సంవత్సర%శీ% స్లొగన్ "సమాజం తో భాగస్వామ్యమై - డెంగ్యూ ను నివారించుదాం." అని నిర్ణయించిందని ఆయన తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ డెంగీ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులో లేవని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు, ఇతరులను కాటు వేసినప్పుడు ఈ వ్యాధి వారికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల డెంగీ బారిన పడినవారు తప్పనిసరిగా దోమతెరల్లోనే నిద్రించాలని. డెంగీ వ్యాధి సోకిన 60శాతంవ్యక్తుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవని ఇలాంటి వారి ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని అందువల్ల డెంగీ విజృంభించిన ప్రాంతాల్లో విస్తృతంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, తీగల వేణి వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, బస్తీ దవాఖాన అధికారి డాక్టర్ శివ, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య విద్యా బోధకులు పురుషోత్త%శీ% , సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, ఎంపిహెచ్ఈఓ వొబిలిశెట్టి రామకృష్ణ, హెల్త్ విజిటర్ రత్నకుమారి, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై బిఆర్ఎస్ ఆందోళన

**-రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు..ధర్నాలు**




తరంగాలు-హైదరాబాద్,

ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, మద్దతు ధరలు, రుణమాఫీ తదితర అంశాల్లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నేతలు ఆందోళనలకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రైతులు కన్నెర్రజేశారు. వ్యవసాయానికి కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఏడిపించిన ప్రభుత్వం ఇప్పుడు పండించిన వడ్లు కొనకుండా గోస పెడుతున్న తీరుపై అన్నదాతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు..గురువారం రాష్ట్ర వ్యాప్తంగా( అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులపై ధర్నా చేపట్టారు.వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రైతుల విషయంలో ఇద్దరూ ఇద్దరే

**-కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై మండిపడ్డ కొండా**



హైదరాబాద్,

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తోందని, ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు కావాలి. అది సాధ్యమయ్యే పనేనా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలోనే రైతు సమస్యలు మొదలయ్యాయని, రైతులు నష్టపోవడానికి రెండు ప్రభుత్వాల తప్పిదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే 5 కేజీలు కాదు.. 10 కేజీల బియ్యం ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆరు మోసాలు చేస్తోందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. కార్పొరేషన్ పేరు మీద రైతులను మరోసారి మోసం చేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ చేస్తారా చేయాణ అనేది రైతులకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట బోనస్ రూ.7,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుకు సంఘటితమైన ఉద్యమాలు చేస్తామన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు స్కూల్స్ ప్రారంభం వరకు పూర్తి కావాలి





**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

తరంగాలు /మహబూబాబాద్,

గురువారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లాలో ఎంపిక అయిన అమ్మ ఆదర్శ పాఠశాలలు 438 కాగా అందులో 432 గ్రౌండింగ్ అయ్యాయని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు ఏ మేరకు పనులు గ్రౌండింగ్ అయ్యాయో తెలుసుకొనుటకు మండలాల వారిగా టీమ్ లు తయారు చేసి రిపోర్ట్ సేకరించాలని అన్నారు. చేపట్టిన పనులన్నీ పాటశాలలు ప్రారంభమునకు ముందు గానే పూర్తి చేయాలని, పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డి ఈ ఓ రామారావు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ పూర్ణ చందర్, మరియు సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది

- తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్
- కరీంనగర్ రైతు ధర్నాలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**తరంగాలు-కరీంనగర్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని.. తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు..ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు తో పాటు భారీ ఎత్తున రైతులు,బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి, అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు%ొా%తప్పుడు హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని%ొా%అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు..రుణమాఫీ, రైతుబరోసా, మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామన్నారు.హామీలేవీ నిలబెట్టుకోకపోవడం వల్లే మేము రైతుల పక్షాన ధర్నా చేస్తున్నాం.అన్నారు..మద్దతుధరతో పాటు ప్రతి రైతు అకౌంట్లో ఎలాంటి నిబంధనలు లేకుండా క్వింటాలుకు రూ.500 రు బోనస్ వేయాలని డిమాండ్ చేసారు..




ఓట్లు డబ్బుల పడగానే సీఎం రేవంత్ మాట మార్చాడని కేవలం సన్నరకానికే రూ.500 బోనస్ ఇస్తాననడం మోస పూరిత చర్య అన్నారు..కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్లను గుర్తించే విధానం లేదని..ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చినా ఇప్పటి వరకు 33 లక్షల టన్నులే కొన్నారని. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతలేవని%ొా%.తాము ఉన్నప్పుడు 95 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నాంఅని గుర్తు చేసారు%ొా%తెలంగాణ లో పంట దిగుబడి తగ్గిందా? లేదంటే రైతులు ప్రయివేటుకు అమ్ముకున్నారా? వెల్లడించాలని అన్నారు. అకాల వర్షాలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని తడిచిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..లేదంటే రైతు ఆగ్రహం చవి చూడక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య కొత్తపల్లి వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కరీంనగర్ పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సర్వర్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, పొన్నం అనిల్ బుర్ర తిరుపతి గౌడ్ మంద రాజమల్లు,గంగాధర చందు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి రైతు మృతి..

**తరంగాలు-తంగళ్ళపల్లి**

పిడుగు పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన తంగళ్ళపల్లి మండలంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిది లోని భరత్ నగర్ గ్రామానికి చెందిన రుద్రారపు చంద్రయ్య (50)అనే రైతు తన వ్యవసాయ పొలంలో పొలం పని చేసుకుంటూ ఉండగా సాయంత్రం పూట అకాల వర్షం ఉరుములతో కూడుకున్న వర్షం పడుతుండగా ఒక్కసారిగా చంద్రయ్య మీద పిడుగు పడడంతో అక్కడే ఉన్న మరి కొంతమంది రైతులు అక్కడికి వచ్చి చూసేసరికి చంద్రయ్య విగత జీవిగా పడి ఉన్నాడని, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారని తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



# అశ్విని హాస్పిటల్ అధ్వర్యంలో పస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణీ



**తరంగాలు-వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం అడవి పదిర, రంగంపేట, గర్జన పల్లి, వన్ పల్లి, పలు గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ కూలీలకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్లను గురువారం అశ్విని హాస్పిటల్ వైద్యులు జి సత్యనారాయణ స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ అభినయ్ ఆదేశాల సహకారంతో హాస్పిటల్ సిబ్బంది అందించారు. ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరుగుతే ప్రథమ చికిత్స కొరకై తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ప్రథమ చికిత్స ప్రమాదం జరిగినప్పుడు వెంటనే వైద్యం చేసుకునే విధంగా పస్ట్ ఎయిడ్ కిట్స్ ను అందించామని వీటిని ఉపయోగించుకోవాలని కూలీలకు హాస్పిటల్ యాజమాన్యం సూచించారు. ఈ కార్యక్రమంలో కరోబార్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, మెట్స్ కూలీలు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి మదర్ డైరీ సభ్యుల ఆర్థిక సహాయం

**తరంగాలు-పెద్దవూర**



మండల పరిధిలోని పోతునూరు గ్రామానికి చెందిన మదర్ డైరీ సభ్యులు పెండ్యాల నరసింహారావు ఇటీవల గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. మృతుడు మదర్ డైరీ లోసభ్యుడుగా ఉండడంతో గురువారం అతడి కుటుంబ సభ్యులకు పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయలుఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో పోతునూరు మదర్ డైరీ చైర్మన్ రేపాకుల బక్కయ్య, హాలియా సొసైటీ మేనేజర్ సత్యం, సూపర్వైజర్ బాలయ్య,డైరెక్టర్ ఎరకల గోపయ్య, ఎలిజాల వెంకటయ్య, ముత్యాలు, నాగరాజు, ఎలిజాల సత్తయ్య, ఎలిజాల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## డెంగ్యూ పై అవగాహన ర్యాలీ..


**తరంగాలు- మాక్లూర్**




మండల కేంద్రంలో ప్రాథమిక ఆసుపత్రి అధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ పై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో దోమలు రాకుండా తగు జాగ్రత్తలను చేపట్టాలని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటేష్, సిఎచ్ఓ ఆనంద్ కుమార్, సూపర్ వైజర్ సుధాకర్, దేవపలేము, అష వర్కర్లు పాల్గొన్నారు

# వచ్చే వ్యవసాయ సీజన్ కార్యాచరణకు ఉపక్రమించాలి: సుధాకర్ రెడ్డి

**తరంగాలు-అశ్వారావుపేట**



వచ్చే వ్యవసాయ సీజన్ ఆయిల్ ఫాం సాగు కార్యాచరణ కు ఉపక్రమించాలి అని,లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్ రెడ్డి క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లక్ష్యాలు పూర్తి చేసిన తర్వాత రబీ సీజన్ లక్ష్యాలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సచించారు. మండలంలోని వారం వారిగూడెం ఆయిల్ఫెడ్ డివిజనల్ కార్యాలయంలో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 17,500 ఎకరాలు, రబీ సీజన్ కు 8,500 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు విస్తరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.ఖరీఫ్ లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేసారు.ఇందుకు గాను అవసరమైన పామాయిల్ మొక్కలు పంపిణీకి నర్సరీల్లో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ముందుగా ఆయిల్ ఫాం సాగుకు అనువైన సారవంతం అయిన భూములను గుర్తించి సాగునీటి సౌకర్యాలను తనిఖీ చేయాలని చెప్పారు.అక్కడ నుండి అశ్వారావుపేట, దమ్మపేట మండలం అప్పారావు పేట పామాయిల్ ఫ్యాక్టరీలను సందర్శించారు. ఫ్యాక్టరీ సామర్థ్యం విస్తరణ పనులను తనిఖీ చేశారు.కొన్ని పనుల జాప్యం పై అసహనం వ్యక్తం చేశారు.గడువులోగా మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఆయిల్ ఫాం సాగు లక్ష్యాల పై క్షేత్ర సిబ్బందిని అప్రమత్తం చేశామని, ఇప్పటికే లక్ష్యానికి అనుగుణంగా వ్యవసాయ భూముల గుర్తింపు పూర్తి అయ్యిందని చెప్పారు.సాగు చేసే రైతులకు తక్షణమే మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నామని అన్నారు.పోడు భూములకు కూడా ధరణి అమలు చేస్తుండటంతో నిర్దేశించిన లక్ష్యాన్ని సులభంగా పూర్తి చేస్తామని వివరించారు. బోరాన్ ఎరువులు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు క్షేత్ర సిబ్బందిని సంప్రదించాలని కోరారు.ఆయన వెంట ఆయిల్ ఫెడ్ ఖమ్మం జిల్లా మేనేజర్ భారతి,డివిజనల్ ఆఫీసర్ బాలకృష్ణ,అశ్వారావుపేట,అప్పారావు పేట ఫ్యాక్టరీ ల మేనేజర్ లు యం.నాగబాబు, కళ్యాణ్,పవన్,వెంకటేష్,గోపాల క్రిష్ణ తదితరులు ఉన్నారు.

# చండూర్ లో ఘనంగా మేడే ఉత్సవాలు

-విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**తరంగాలు-చండూరు**



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చండూర్ సబ్ స్టేషన్ ఆవరణలో గురువారం మేడే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్ఇన్ స్పెక్టర్ యాదగిరి జండా ఆవిష్కరించినారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటయ్య హాజరై మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీల తో సంబంధం లేకుండా నిరంతరం విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ దే అని అలాగే సంస్థలో విద్యుత్ కార్మికులు నిరంతరం కష్టపడి 24 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని, ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ ల వారీగా ప్రమోషన్లు కల్పించాలని,విద్యుత్ సంస్థలో ఇప్పటివరకు కార్మికులకు పదోన్నతులను ఇవ్వలేదని వాటిని సమీక్షించి తక్షణమే పదోన్నతులు ఇవ్వాలని ఆయన అన్నారు. విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరిగి లైన్ మెన్ లపై అధిక పని భారం పడుతుందని క్షేత్రస్థాయిలో జూనియర్ లైన్మెన్ ల పోస్టులు భర్తీ చేసి పని భారం తగ్గించాలని, విద్యుత్ సంస్థలో పని చేస్తున్నటువంటి కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అదనపు కార్యదర్శి టి.శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు రాంబాబు,డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్.బాలు నాయక్, డిస్కం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ముత్తయ్య, డివిజన్ కోశాధికారి యం. డి.షరీఫ్ పాష,చండూర్ సెక్షన్ లీడర్ షజ్జు పాష ,ముత్యంరెడ్డి, మనోహర్ రెడ్డి ,చంద్రమౌళి,వెంకన్న,సైదులు, కుమార్ ,గిరి, యాదయ్య,పరమేష్ ,నర్సింహ,శంకర్,కృష్ణ,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ సుజాత మృతిపై వీడనున్న మిస్టరీ..

-పగడ్బందీగా, చాకచక్యంగా వ్యవహరిస్తున్న తాడ్వాయి పోలీసులు

**తరంగాలు-తాడ్వాయి**



మండలంలోని కాటాపూర్ 3వ అంగన్వాడి సెంటర్ టీచర్ రడం సుజాత హత్య పెద్ద సంచలనంగా మారింది. అనేక అనుమానాలు వ్యక్తం కావడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ఆదేశాల మేరకు పస్రా సీఐ శంకర్, తాడ్వాయి స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు వచ్చి విచారణ చేపట్టారు. సమగ్ర దర్యాప్తు చేశారు. పలు అంశాలు వెలువడ్డాయి. హత్యకు సంబంధాలు ఉన్న సరిహద్దు ఏటూర్ నాగారం మండలానికి చెందిన ఇద్దరినీ, ఇంకొకరిని ముగ్గురిని పోలీస్ స్టేషన్లో విచారిస్తున్నట్టు తెలిసింది. అంగన్వాడి టీచర్ సుజాత మృతిపై మిస్టరీ వీడనుంది. నేడు రేపు మీడియా ఎదుట వివరాలు వెల్లడించేందుకు పోలీసు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసుకున్నారు.

పోలీసులు ముమ్మరంగా విచారణ..

హత్య జరిగిన అతి తక్కువ సమయంలోనే 12 గంటల లోపు పూర్తి సమాచారం సేకరించినట్లు తెలిసింది. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పసర సిఐ శంకర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి నిర్విరామ కృషి చేశారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# మేడిపల్లి-మాల్ బస్సులను పునరుద్ధరించాలి

**– శ్రీను నాయక్, రవీందర్ గుప్త**



**తరంగాలు–యాచారం**
బస్సులు పున:ప్రారంభించాలని కడ్తల్ సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్ అధికారులను కోరారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోన సమయంలో రద్దు చేసిన టి ఎస్ ఆర్ టి సి కల్వకుర్తి డిపో నుండి మేడిపల్లి హైదరాబాద్ , మేడిపల్లి -మాల్ సేటల్ బస్సు, అమనగల్ మాల్ నైట్ హాల్ట్ , ముద్వేని మాల్ బస్సులను పున:ప్రారంభించాలని హైదరాబాదులోని బస్సు భవన్లో టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ కు ఫౌండేషన్ అధ్యక్షులు రవిందర్ గుప్త వినతిపత్రం అందజేశారు. మరియు కల్వకుర్తి డిప్పో మేనేజర్ కు పలుమార్లు ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేదు అని అన్నారు బస్సు పున:ప్రారంభించక పోతే త్వరలో కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి , రవాణా శాఖ మంత్రి ని కలుస్తామని తెలిపారు. తరువాత ఆందోళన బాట పడతామని శ్రీను, రవీందర్ తెలిపారు.కడ్తల్ మండలం లోని పలు గ్రామాలకు చెందిన మహిళలు రైతులకు ఆకుతోటపల్లి , అమనగల్ బ్యాంకు లో ఖాతాలు ఉన్నాయి వారు బ్యాంకు రైతులు రుణాలకు , డ్వాక్రా మహిళలు పోయి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని అమనగల్ పరిధిలోని ఆకుతోటపల్లి శెట్టిపల్లి గౌరారం కడ్తాల మండల పరిధిలోని ముద్విన్ ,సరికొండ పల్లె చిలక తండా మరియు యాచారం మండల పరిధిలోని మేడిపల్లి మాల్ బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని శ్రీను నాయక్, రవీందర్ గుప్త డిమాండ్ చేశారు.

# డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్**



**తరంగాలు–వనపర్తి**
డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దరి చేరకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో ఎలాంటి నీరు నిల్వ గానీ, కొబ్బరి చిప్పలు గానీ, పాత టైర్లు గానీ లేకుండా చూసుకోవాలని సూచించారు. కూలర్లు వాడే వారు ఎప్పటికప్పుడు అందులో నీటిని మారుస్తూ శుభ్ర పరచుకోవాలని చెప్పారు. పగటి పూట కుట్టే దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. ఎవరికైనా జ్వరం వస్తే ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆస్పత్రి కి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కాపురం చెరువులో బయటపడ్డ అరుదైన విగ్రహం

**– చెరువు ప్రక్కన కాకతీయుల ఖిల్లాలు**



**తరంగాలు –మల్హర్ రావు**
మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాపురం గ్రామంలో కాపురం చెరువులో అరుదైన విగ్రహం బయట పడింది. స్థానికుల పూర్తి కథనం ప్రకారం బుధవారం ఉదయాన్నే గ్రామంలోని కొందరు యువత బహిర్భుమికి వెళ్లిన నేపథ్యంలో చెరువు మత్తడి వద్ద విగ్రహం కనిపించినట్లుగా తెలిపారు. కాకతీయుల కాలంనాటి ఖిల్లాలను అనుకోని ఉన్న చెరువులో వేసవి కాలం నేపథ్యంలో నీరు తగ్గి చెరువు అడుగంటడంతో అరుదైన విష్ణుమూర్తి విగ్రహం బయట పడిందా లేదా ఎవరైనా గుప్త నిధుల తవ్వకాల్లో భాగంగా బయట పడిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కారణం కాపురం గుట్టలు గుప్త నిధుల తవ్వకాలను ఒక పెద్ద అడ్డాగా పేరుంది. గతంలో పురావస్తు శాఖ అధికారులు పలుమార్లు కాకతీయుల కాలంనాటి కాపురం గుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.కానీ ఏళ్ళు గడుస్తున్నా దాని ఊసే కరువైంది. ఇప్పటికే కాపురం గుట్టల్లో కాకతీయుల నాటి పురాతన విగ్రహాలు, అరుదైన శిలలు, గుహలు ఉన్న విషయం తెలిసిందే.. ప్రభుత్వం, పురాతన శాఖ అధికారులు దృష్టి సారిస్తే జిల్లాలోనే పెద్ద పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయి.

## తరుగు పేరుతో రైతులను మోసం చేసిన మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి: వెంకట్ గౌడ్



**తరంగాలు– గాంధారి**
ఈరోజు గాంధారి మండలంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. కోనుగోలు కేంద్రం వద్ద రైతుల ఇబ్బందులు తేలుసుకోన్నమని, ఇదే పరిస్థితి జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తమ పంటను అమ్ముకోవడానికి నానా కష్టం పడుతున్నారని, అటువంటి రైతులను ఆసరా చేసుకుని పండించిన పంటను తొందరగా పంపించడం కోసం తరుగు పేరు మీద రైతులను మోసం చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న కొంతమంది సిబ్బంది అదేవిధంగా రైస్ మిల్ యజమానులు కుమ్మక్కై రైతులను క్వింటాలకు 5 కిలోల చొప్పున తరుగు పేరుతో మోసం చేసి పంటను తరలిస్తున్నారని, ఇటువంటి తరుగు పేరుతో మోసం చేసిన వాటిని జిల్లా కలెక్టర్ గారు స్పందించి సరైన దర్యాప్తును జరిపించి తరుగు పేరుతో ఇప్పటివరకు ఎంత ధాన్యం రైస్ మిల్లర్లుకు తరలించరో, సంబంధించిన రైతులు అందరికీ ప్రతి కింటాలుకు ఐదు కిలోల చొప్పున ధర కట్టించి ఇవ్వాలని, అదేవిధంగా వర్షంతో తడిసిపోయిన ధాన్యాన్ని తూకం వేయాలని వారికి అధికతరుగును డిమాండ్ చేయకూడదని, అదేవిధంగా ఈరోజు రేపు వర్షాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం చెప్పింది. కాబట్టి కొనుగోలు కేంద్రాల వద్ద తగు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ తో పాటు జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్ మండల నాయకులు ప్రకాష్, కిషన్ రావు, సాయిలు,మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం బిఆర్ఎస్ ధర్నాలు సిగ్గుచేటు

**-గతంలో కాల్పులు జరిపి...బేడీలు వేసిందే వారు**
**-రైతులను ఏనాడూ ఆదుకోని కెసిఆర్**
**-రైతుల పక్షాన కాంగ్రెస్ ఆదుకుంటుంది**
**-ఎమ్మెల్సీ జీవిన్ రెడ్డి వెల్లడి**



**తరంగాలు–నిజామాబాద్,**
రైతుల కోసం బీఆర్ఎస్ ధర్నాలు చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం కంటే అదనంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు తెరిచి కొనుగోళ్ల చేస్తున్నామని ఎమ్మెల్సీ తెలిపారు. అలాగే జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని, తడిసిన ధాన్యం కూడా కొనాలసని సిఎం ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ ధర్నాలు చేయడం రాజకీయం తప్ప మరోటి కాదన్నారు. సీఎం రేవంత్ రైతు సంక్షేమ సర్కార్ నడిపిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు సిగ్గు, లజ్జా లేకుండా ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే రైతులకు సీఎం రేవంత్ తీపికబురు చెబుతారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా... సీఎం రేవంత్ సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారన్నారు. కేసీఆర్ లాగా రైతుల విషయంలో మోసం చేసే సర్కార్ తమది కాదన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గత పదేళ్లల్లో రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు సంకెళ్లు వేసింది బీఆర్ఎస్ కాదా అని నిలదీశారు. గతంలో బేడీలు వేశారని.. నేరెళ్ల ఘటన ఎవరి హయాంలో జరిగిందని అన్నారు. రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం గోసపుచ్చుకుందని.. దాన్ని ఎవరు మర్చిపోలేదన్నారు.

## సాయి బాబా ఆశీస్సులు అందరి మీద వుండాలి ఉప్పల శ్రీనివాస్ గుప్త



**తరంగాలు–ఎల్బీనగర్**
సాయిబాబా ఆశీస్సులు అందరి మీద ఉండాలని ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ , టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు గురువారం సాయిబాబా ప్రసాదాన్ని నాగోల్ లోని తన నివాసంలో అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ గురువారం సందర్భంగా సాయి బాబా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆ సాయి బాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు ఉప్పల స్వప్న, ఉప్పల సాయి కిరణ్ గుప్త ,ఉప్పల సాయి తేజ గుప్త పాల్గొన్నారు.

## నీటిసంపులో పడి వ్యక్తి మృతి....



**తరంగాలు–తలకొండపల్లి**
తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామంలో గురువారం ఉదయం నీటిసంపులో పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా. మహబూబ్నగర్ నుంచి. భవాని. 45 సంవత్సరాలు అనే వ్యక్తి చంద్రధన గ్రామానికి గత రెండు రోజుల క్రితం వచ్చి బ్రహ్మోత్సవాలు చురుకుగా పాల్గొన్నారు.. గురువారం తెల్లవారుజామున బావి దగ్గరలో ఉన్న సంపులో స్నానానికి వెళ్ళినప్పుడు అందులోకి జారిపడి మృతి చెందాడు. ఇతనికి భార్య ఒక కూతురు ఉన్నారు. ఇతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి...

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తరంగాలు–యాచారం**
చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (2008–09) బ్యాచ్ సంబధించిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తమ్మలోనిగూడ గ్రామం దగ్గర లోని నిరిచ్ మండ్ హెూటల్ లో ఒకచోట కలుసుకున్నారు.ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందనారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు సత్తయ్య, యాదయ్య, మధుమోహన్ , రాజు , అంజయ్య తదితరులు గురువులను పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేకం ఐలేష్, పత్తి రాజు, శ్రీలత, మాధవి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ దహన సంస్కారానికి రూ. 20వేల ఆర్థిక సాయం

**– జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత, సీడీపీఓ మల్లీశ్వరి**

**తరంగాలు–తాడ్వాయి**
మండలంలోని కాటాపూర్ అంగన్వాడి 3వ సెంటర్ అంగన్వాడి టీచర్ రడం సుజాత ఇటీవల మొన్న మంగళవారం హత్య కు గురై మృతి చెందిన విషయం విధితమే. అంగన్వాడి టీచర్ సుజాత దహన సంస్కారాల నిమిత్తం ఐసీడీఎస్ జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత, సీడీపీఓ మల్లీశ్వరి తో కలిసి రూ. 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. వారు మాట్లాడుతూ.. సుజాత కుటుంబాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మల్లీశ్వరి గ్రామస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.





## థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో నింద టీజర్..

హ్యాపీడేస్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఆ వెంటనే కొత్త బంగారు లోకం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు హీరో వరుణ్ సందేశ్. వరుసగా రెండు సినిమాలతో సక్సెస్ అందుకుని తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన వరుణ్.. ఆ తర్వాత మాత్రం స్లో అయ్యాడు. కొత్త బంగారు లోకం హిట్ తర్వాత ఈ హీరో నటించిన ఏ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకోలేకపోయాయి. దీంతో నెమ్మదిగా అటు అవకాశాలు రావడం కూడా తగ్గిపోయింది. పెళ్లి తర్వాత అమెరికా వెళ్లిన వరుణ్ కొంతకాలం అక్కడే ఉన్నాడు. కొన్నాళ్ల తర్వాత బిగ్ బాస్ రియాల్టీ షో ద్వారా మరోసారి అడియన్స్ ముందుకు వచ్చాడు. ఈ షో తర్వాత పలు సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తూ తిరిగి వెండితెరపై సందడి చేస్తున్నాడు. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత వరుణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా నింద. మర్డర్ థ్రిల్లర్ ప్రాజెక్టుగా రూపొందుతున్న ఈ సినిమాను ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రానికి రాజేష్ జగన్నాథం దర్శకత్వం వహిస్తున్నారు. నింద టైటిల్ కు కాంద్రకోట మిస్టరీ అనే క్యాప్షన్ ఇచ్చారు ఇప్పటికే నింద సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ ఆసక్తిని కలిగించాయి. ఇక తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. వీడియో చూస్తుంటే మర్డరీ మిస్టరీ నేపథ్యంతో స్పెస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలా అనిపిస్తుంది. జీవితంలో కొన్నిసార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు.. అనే డైలాగ్ తో మొదలైన టీజర్ చాలా ఆసక్తిగా సాగింది. అలాగే ఈ సినిమాలో అందమైన ప్రేమకథ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. టీజర్ విజువల్స్ న్యాచురల్ గా ఉన్నాయి. అలాగే బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అదిరిపోయింది. ఇందులో వరుణ్ సీరియస్ లుక్కులో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇక చాలా కాలం తర్వాత నింద సినిమాతో వరుణ్ సూపర్ హిట్ అందుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం నింద సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో తనికెళ్ల భరణి, భద్రం, సూర్య కుమార్, ఛత్రపతి శేఖర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు.


## జీవితంలో కొన్ని త్యాగాలు తప్పవు: జాన్వీ

'జీవితంతో కొన్ని సాధించాలంటే కొన్ని త్యాగాలు చేయాలి, సవాళ్లను ఎదుర్కొవాలి, అలాగే అభిమానులు, ప్రేక్షకులను మెప్పించాలంటే కథానాయికగా బలమైన కథలు ఎంచుకోవాలి. వాటితో ప్రేక్షకులను మెప్పించాలి. అందుకోసం చాలా కష్టపడాలి' అంటున్నారు బాలీవుడ్ యువకథానాయిక జాన్వీకపూర్. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' చిత్రం కోసం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని ఆమె చెప్పారు. రాజ్‌కుమార్ రావ్‌తో కలిసి ఆమె నటించిన చిత్రమిది. క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కింది. ఈ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో షూటింగ్ టైమ్‌లో ఎదుర్కొన్న సవాళ్లను గురించి చెప్పుకొచ్చింది. ఈ సినిమా కోసం రేయింబవళ్లు కష్టపడి క్రికెట్ నేర్చుకున్నాను. దర్శకుడు శరణ్ శర్మ ఏ పనిలోనైనా నాణ్యతని కోరుకుంటారు. క్రికెట్ నేపథ్యంలో కథ కాబట్టి నేను తప్పక క్రికెట్ నేర్చుకోవాలని పట్టుబట్టారు. ఎలాంటి వీఎఫ్ఎక్స్ ఉపయోగించకూడదన్నారు. శిక్షణ సమయంలో ఎన్నో దెబ్బలు తగిలాయి. భుజాలు డిస్‌లొకేట్ అయ్యాయి. ఈ చిత్రాన్ని వదిలేద్దామని అనుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ నేను క్రికెట్ ఆడగలనని నాలో ధైర్యం నింపింది శిక్షకులు అభిషేక్ నాయర్, నాయర్, విక్రాంత్ సర్ మాత్రమే' అని అంది. సినిమా ప్రమోషన్ లో ఆరు నంబరు కలిగిన దుస్తుల్ని మాత్రమే ఎందుకు ధరిస్తున్నారు అన్న ప్రశ్నకు.. 'ఈ సినిమాలో నేను పోషించిన మహిమ పాత్ర క్రికెట్ ఆటలో ఆరు నంబరు గల జెర్సీనే ధరిస్తుంది. ఆమె ధోనీకి వీరాభిమాని. మేము కూడా షూటింగ్ సమయంలో ధోని ధరించే ఏడు నంబరు జెర్సీనే ఉపయోగించాలనుకున్నాం. కానీ ఆ నంబరు ఆయనకు మాత్రమే సొంతం అనుకొని ఆరుని నిర్ణయించాం. అంతేకాదు ఆరు నా లక్కీ నంబరు కూడా. ఈ సినిమాకు కూడా ఆ అదృష్టం కలిసిరావాలని ఆశిస్తున్నా' అని చెప్పారు. జాన్వీ. ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ప్రస్తుతం జాన్వీ రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటిస్తోంది.



## విజయ్ చేజార్చుకున్న బిగ్ హిట్స్

చిత్ర పరిశ్రమతో పాటు, యువతలోనూ క్రేజ్ సొంతం చేసుకున్న కథానాయకుడు విజయ్ దేవరకొండ ఇటీవల ఆయన నటించిన 'ఫ్యామిలీస్టార్' ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. ప్రతీ నటుడి దగ్గరకు కొన్ని కథలు వస్తుంటాయి. అన్నింటినీ అందరూ చేయలేరు కదా! అలాగే విజయ్ దగ్గరకు వచ్చిన ఓ నాలుగు కథలు వివిధ కారణాల వల్ల ఆయన చేయలేకపోయారు. వేరే హీరోలతో చేసిన ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. విజయ్ దగ్గరకు వచ్చిన కథల్లో 'భీష్మ' ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్, రష్మిక జంటగా నటించిన ఈ మూవీ మంచి ఎంటర్‌టైనర్‌గా అలరించింది. ఆర్గానిక్ ఫార్మింగ్ నేపథ్యంలో సాగే కథను వెంకీ తొలుత విజయ్‌కు చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల రిజెక్ట్ చేయాల్సివచ్చింది. ఈ మూవీ నితిన్ కెరీర్‌కు మంచి హెల్ప్ అయింది. అటు పూరి జగన్నాథ్, ఇటు రామ్ కెరీర్‌లో మైలురాయిలా నిలిచిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. తొలుత పూరి ఈ కథను విజయ్‌కు వినిపించారు. అయితే, డ్యూయల్ రోల్ కాన్సెప్ట్ విషయంలో విజయ్‌కు కొన్ని అనుమానాలు ఉండటంతో మూవీ చేసేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో కథ రామ్ దగ్గరకు వెళ్లడం, తన ఎనర్జీని వందరెట్లు పెంచి 'ఇస్మార్ట్ శంకర్'గా రామ్ అలరించడం జరిగిపోయాయి. ఇప్పుడు ఆ మూవీకి కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' రాబోతోంది. ఆ తర్వాత పూరి–విజయ్ కాంబోలో వచ్చిన 'లైగర్' ఫలితం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. యువతను విశేషంగా ఆకట్టుకున్న చిత్రాల్లో 'ఆర్‌సి 100' ఒకటి. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ యూత్ రొమాంటిక్ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, కార్తికేయకు మంచి కెరీర్‌ను అందించింది. తొలుత ఈ మూవీ దర్శకుడు అజయ్ పలువురు నటులను అనుకున్నారు. శర్వానంద్‌కు కథ వినిపించినా, రొమాంటిక్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో ఆయన వద్దనుకున్నారు. దీంతో విజయ్ దేవరకొండను సంప్రదిస్తే, అప్పటికే తాను చేసిన 'అర్జున్ రెడ్డి' తరహాలోనే ఉంటుందని భావించి నో చెప్పారు. బుచ్చిబాబు దర్శకత్వంలో 2021లో వచ్చిన 'ఉప్పెన' మూవీ యువతను విశేషంగా ఆకట్టుకుంది. వైష్ణవ్‌తేజ్, కృతిశెట్టి జోడీ నటనకు ఫిదా అయిపోయారు. ఇక దేవిశ్రీ మ్యూజిక్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈ మూవీలో హీరోగా ఫస్ట్ ఛాయిస్ విజయ్ దేవరకొండ.



## నా బ్యాంక్ ఖాతా హ్యాక్ కాలేదన్న రేణూ

తన బ్యాంకు ఖాతా ఏమీ హ్యాక్ అవలేదని, తానే డొనేషన్ కోసం వివరాలు షేర్ చేశానని, సినీ నటి రేణు దేశాయ్ అన్నారు. జంతు సంరక్షణ కోసం రూ.3500 విరాళంగా ఇవ్వాలంటూ ఇన్‌స్టా వేదికగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. దీంతో పలువురు నెటిజన్లు స్పందించారు. మరికొందరేమో, ఆమె బ్యాంకు ఖాతాను గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి, ఇలా డబ్బులు అడుగుతున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పెట్టారు. ఈ క్రమంలో రేణు దేశాయ్ వీడియో విడుదల చేశారు. తాను ఆ పోస్ట్ పెట్టడం వెనుక కారణాన్ని వివరించారు. అందరికీ నమస్కారం. కొన్ని రోజుల కిందట నాకు ఫుడ్ పాయిజన్ అయింది. హెల్త్ బాగోలేక వీడియోలు చేయడం లేదు. రూ.3500 కోసం రిక్వెస్ట్ నేనే పెట్టాను.. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అవలేదు. విరాళం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. జంతు సంరక్షణ కోసం నేను రెగ్యులర్‌గా విరాళాలు ఇస్తూ ఉంటాను. దేనికి ఎంత విరాళం ఇవ్వాలనే దానిపై నెలవారీ నాకొక బడ్జెట్ ఉంటుంది. దాని ప్రకారం ఇస్తాను. నా దగ్గర ఉన్న మొత్తం డబ్బు ఇచ్చేస్తే, నా కోసం, నా పిల్లలకు ఏమీ మిగలదు. ఇంటి అవసరాలు చూసిన తర్వాత మిగిలితే, అప్పుడే విరాళాలు అందిస్తాను. మీరు నా సామాజిక మాధ్యమాలను ఫాలో అవుతుంటే మీకు ఆ విషయం తెలుస్తుంది. గత రెండు, మూడు నెలలుగా మాత్రమే విరాళాలు ఇవ్వడం మొదలు పెట్టాను. ఆకలితో బాధపడే చిన్నారుల కోసం, సంరక్షణ అవసరమైన కుక్కలు, పిల్లులు, ఆవులకు సాయం చేస్తా. రాబోయే ఏడాదిన్నరలో షెల్టర్ కట్టేందుకు ప్రయత్నిస్తున్నా. అప్పుడు అధికారికంగా మీ నుంచి విరాళాలు అడుగుతాను.



## విజయ్ దేవరకొండ జోడీగా సాయిపల్లవి

సినిమాల ఎంపికలో చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది అగ్ర కథానాయిక సాయిపల్లవి. కథలో కొత్తదనం ఉంటేనే అంగీకరిస్తుంది. పాత్రలపరంగా కూడా ప్రతి చిత్రంలో వైవిధ్యాన్ని ప్రదర్శించాలని ప్రయత్నిస్తుంటుంది. అందుకే ఈ తమిళ సోయగానికి స్టార్ హీరోలకు ఉన్నంత క్రేజ్ ఉంది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో నాగచైతన్య సరసన 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం ఆమె విజయ్ దేవరకొండతో జోడీ కట్టబోతున్నదని తెలిసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ మూడు చిత్రాలతో బిజీగా ఉన్నారు. దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్నది. గ్రామీణ నేపథ్యంలో యాక్షన్ కథాంశమిది. ఇటీవల విజయ్ దేవరకొండ జన్మదినం సందర్భంగా విడుదల చేసిన ప్రచార చిత్రం అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సినిమాలో సాయిపల్లవిని కథానాయికగా ఎంపిక చేశారని సమాచారం. కథలోని కొత్తదనంతో పాటు తన పాత్ర ఛాలెంజింగ్‌గా అనిపించడంతో ఆమె ఈ సినిమాకు ఓకే చెప్పిందని అంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్'తో పాటు హిందీలో 'రామాయణ' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**